ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
పశ్చిమ గోదావరి
జిల్లా వార్తలు
7
శనివారం 5 అక్టోబరు 2024



భీమవరం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 37.0 - కనిష్ఠం : 25.0
తణుకు : 37.0 - 26.0

అన్న క్యాంటీన్లకు నోడల్ ఆఫీసర్లు

భీమవరం టౌన్, అక్టోబరు 4 : అన్న క్యాంటీన్‌లకు నోడల్ ఆఫీసర్లగా మునిసిపల్ కమిషనర్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. క్యాంటీన్‌లో అల్పాహారం, భోజనాలు చేసే వారి సంఖ్యను కచ్చితంగా గుర్తించేలా చూడాల్సిన బాధ్యత వీరికి అప్పగించింది. భోజనం, అల్పాహారాలను అందించే బాధ్యత అక్షయపాత్రది. కొన్ని చోట్ల భోజనాల సరఫరాకు, స్థానికంగా ఉండే డిమాండ్‌కు పొంతన ఉండడం లేదు. ప్రతీరోజు ఆహారం తీసుకున్న వారి సంఖ్య స్పష్టంగా ఉండాలి. టోకెన్ విధానాన్ని కచ్చితంగా అమలుచేయాలి. జిల్లాలో భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, నర సాపురం పట్టణాల్లో తొమ్మిది క్యాంటీన్లు ఉన్నాయి. వీటిల్లో రోజూ వందలాది మంది భోజనాలు చేస్తున్నారు. టోకెన్‌ల జారీలో నిర్వాహకులు ఇచ్చే సంఖ్యకు పొంతన ఉండ డం లేదు. దీంతో వీటి పర్యవేక్షణ బాధ్యతను మునిసిపల్ కమిషనర్లకు అప్పగించింది. వీరు టోకన్ల వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేస్తారు. దీని ఆధారంగానే బిల్లులు చెల్లిస్తారు.

రేషన్ షాపులకు త్వరలో నోటిఫికేషన్

ఆకివీడు, అక్టోబరు 4 : జిల్లాలోని కొత్త రేషన్ షాపులకు త్వరలో నోటిఫికేషన్ వెలువడనున్నట్లు జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. భీమవరం నుంచి శుక్రవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన తహశీల్దార్లతో మాట్లాడారు. 'జిల్లాలో మొత్తం 1052 రేషన్ దుకాణాలు ఉండగా, ఐదు లక్షల 67వేల 651 కార్డులు ఉన్నాయి. వీటిలో 800 కార్డులు పైబడి 60 షాపులు ఉన్నాయి. వీటిని రెండుగా విభజిస్తాం. కొన్ని చోట్ల కొందరు డీలర్లు చనిపోగా, కొన్నిచోట్ల డీలర్లు మానేశారు. వీటిని భర్తీ చేస్తాం. పట్టణాల్లో ఒక్కో డీలర్‌కు 500 నుంచి 550 కార్డులు, గ్రామీణ ప్రాంతాల్లో 400 నుంచి 450 కార్డుదారులు ఉండే విధంగా రేషన్ షాపులు కొనసాగుతాయి. అభ్యంతరాలుంటే ఈ నెల ఎనిమిదో తేదీలోగా దరఖాస్తులు చేసుకుంటే 14 లోపు పరిష్కరిస్తాం' అని చెప్పారు. కాన్ఫరెన్స్‌లో నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, జిల్లాలోని తహశీల్దార్లు పాల్గొన్నారు.

బల్లిపాడు మదన గోపాలస్వామి ఆలయ నిధులు గోల్‌మాల్

- గ్రామస్థులు, రైతుల ఆందోళన

వారు కవలలు.. చోరీల్లో సిద్ధహస్తులు

- చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతుండగా పట్టివేత.. ఐదు లక్షల సొత్తు స్వాధీనం

పూల ధరలకు రెక్కలు

- కేజీ చామంతి వంద నుంచి రూ.300
- తెల్ల చామంతి రూ.200 నుంచి రూ.350కు పెరుగుదల - 7లో



బంగారు కాంతులతో శ్రీవారి గర్భాలయం
ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి గర్భాలయం పసిడి కాంతులతో మెరుస్తోంది. బంగారు రేకులతో శిల్పకళ ఉట్టిపడేలా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దీనికి కోటీ 64 లక్షల రూపాయలు ఖర్చు అయినట్లు దీపక్ నెక్స్‌జెన్ ఫీడ్స్ కంపెనీ యాజమాన్యం తెలిపింది.



గాయత్రీ దేవిగా పార్వతీ దేవి
శరన్నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. రెండో రోజు శుక్రవారం పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో పార్వతీ దేవిని గాయత్రి దేవిగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా అభివృద్ధికి

సమగ్ర ప్రణాళిక

స్వర్ణాంధ్ర - జిల్లా విజన్ ప్లాన్ 2029 సమీక్షలో మంత్రి నిమ్మల



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు, చిత్రంలో ఎమ్మెల్యేలు రఘురామకృష్ణరాజు, బొలిశెట్టి శ్రీనివాస్, నాయకర్, కలెక్టర్ నాగరాణి, జేసీ తదితరులు

భీమవరం టౌన్, అక్టోబరు 4 : స్వర్ణాంధ్ర-2047లో భాగంగా జిల్లా అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆదేశించారు. శుక్రవారం భీమవరం కలెక్టరేట్‌లో స్వర్ణాంధ్ర 2024 భాగంగా జిల్లా విజన్ ప్లాన్-2029 రూపకల్పనకు సలహాలు, సూచనల కోసం ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ వర్గాల పారిశ్రామిక వేత్తలతో ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి మాట్లాడారు. 'అందుబాటులో ఉన్న వనరులను క్రోడీకరించి జిల్లా అభివృద్ధికి బాటలు వేసే సమగ్ర ప్రణాళికను రూపొందించాలి. ప్రధానంగా వ్యవసాయం, ఆక్వా, కోకోనట్, సముద్ర తీర ప్రాంతంలో టూరిజం, టెంపుల్ టూరిజం తదితర అంశాలను బేరీజు వేసుకొని ప్లాన్ తయారు చేయాలి. మటన్, చికెన్‌తోపాటు రొయ్యల వినియోగం పెరిగేందుకు కొత్త రకాల వంటకాలు తయారు చేసి మార్కెటింగ్ చేయాలి. కొబ్బరి పీచుతో ప్రత్యామ్నాయ ఉత్పత్తుల తయారీ, వ్యవసాయ పరిశోధనలో బియ్యం, నూక, తవుడు వంటి ఉత్పత్తులు కాకుండా కొత్తవి అన్వేషించాలి. జిల్లా అభివృద్ధికి పరిశ్ర మలు, వ్యవసాయం, లా అండ్ ఆర్డర్, రహదారులు బాగుండాలి. జిల్లాలో ఎక్కువగా కాలువలకు ఆనుకుని రోడ్డు మార్గాలు ఉండడంతో ఇవి త్వరగా దెబ్బ తింటున్నాయి. ముందుగా రోడ్డు పక్కన సివాల్స్ ప్రపోజ్ చేసి రోడ్లు నిర్మాణాలు చేపట్టాలి' అని సూచించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని భౌగోళిక పరిస్థితులను మిళితం చేసి జిల్లా అభివృద్ధి ప్లాను రూపొందించినట్లు చెప్పారు.

భీమవరానికి విమానాశ్రయం ఏర్పాటు చేయాలి

ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ 'భీమవరం పట్టణానికి విమానాశ్రయం ఏర్పాటుచేయాలి. కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలి. ఉపాధ్యాయుల కొరత రాకూడదు. స్కూళ్లల్లో ఆట స్థలం తప్పక ఉండాలి' అని సూచనలు ఇచ్చారు. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలు, వరదలకు దెబ్బతిన్న వ్యవసాయం, ఆక్వా రంగాలను ఆదుకోవాలని కోరారు. పట్టణాలు దీటుగా గ్రామాలు అభివృద్ధి చెందాలంటే పట్టణాలకు అనుసంధానంగా గ్రామాలకు రహదారులు ఉండాలన్నారు. ఇక్కడ ఉత్పత్తి అయ్యే ఆక్వా, కూరగాయలను 36 గంటల్లో దూర ప్రాంతాలకు పంపగలిగితే మంచి లాభాలు వస్తాయని అన్నారు. తాడేపల్లిగూడెంకు విమానాశ్రయం ఏర్పాటు చేయాలన్నారు. నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 రాష్ట్ర ప్రభుత్వం మంచి కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. సముద్ర సంపదను మంచి రేటుకు అమ్ముకున్నప్పుడే మత్స్యకారుల జీవన స్థితిగతులు మారతాయన్నారు. ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేస్తే మత్స్యకారులకు మంచి గిట్టుబాటు ధర వస్తుందన్నారు.

క్లీన్‌నెస్‌లో ప్రథమ స్థానం

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో క్లీన్లినెస్ టార్గెట్ యూనిట్స్ విభాగంలో రాష్ట్రంలోనే పశ్చిమగోదావరి జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున వచ్చిన అవార్డును మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు నాయకర్, కనుమూరి రఘురామ, బొలిశెట్టి కలిసి కలెక్టరు నాగరాణి, జేసీ రాహుల్‌కుమార్ రెడ్డి, జిల్లా అధికారులకు అందించారు. డీఆర్వో జె.ఉదయభాస్కరరావు, జిల్లా చీఫ్ ప్లానింగు అధికారి ఎం.మోహనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, రైతులు, కౌలు రైతులు, ఆక్వా, పౌల్ట్రీ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఇప్పటికి 53

మూడు రోజుల్లో మద్యం షాపులకు వచ్చిన దరఖాస్తులు

9 వరకు గడువు.. 11న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు

భీమవరం క్రైం, అక్టోబరు 4 : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో మద్యం దుకాణాలను చేజిక్కించుకోవడానికి దరఖాస్తుల సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. చివరి మూడు రోజుల్లోనే ఈ సంఖ్య అమాంతం దూసుకుపోయే అవకాశం ఉంది. ఇప్పటి వరకు ఎమ్మెల్యేలు, వారి మద్దతుదారులు తమ నియోజకవర్గాల్లో ఎవరెవరు దుకాణాలపై దృష్టి పెట్టారు.. మరెవరెవరు సిండికేట్‌గా మారి వ్యాపారాన్ని దక్కించుకోవాలనుకుంటున్నారనే దానిపైనే ఆరా ఆరంభమైంది. వాస్తవానికి గతంతో పోలిస్తే ఈ సారి మద్యం విధానం పూర్తిగా మారింది. ఇప్పటి వరకు ప్రభుత్వ ఆధీనంలో ఉన్న దుకాణాలు ఇప్పుడు ప్రైవేటు చేతిలోకి వస్తున్నాయి. మద్యం వ్యాపారంలో ఏడాదికి భారీ ఎత్తున ఎక్సైజ్‌టాక్స్ వసూలు చేస్తున్నా దీనిని ఏ మాత్రం ఖాతరు చేయకుండా దరఖాస్తులకే ఆరాటపడుతున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని 175 షాపులకు గాను మూడో రోజు శుక్రవారం నాటికి 53 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా తాడేపల్లిగూడెం డివిజన్‌లోని 36 దుకాణాలకు 17 దరఖాస్తులు అందాయి. తణుకు డివిజన్‌లో 33కు ఐదు, పాలకొల్లులో 19కు ఐదు, నరసాపురంలో 24కు ఐదు, భీమవరంలో 40కు ఆరు, ఆకివీడు డివిజన్‌లోని 23 షాపులకు 15 దరఖాస్తులు అందాయి. వేలానికి ముందే దరఖాస్తు ఫీజు రెండు లక్షలువున్నా ఏ మాత్రం ఖాతరు చేయకుండా పెద్ద ఎత్తున దరఖాస్తులు ప్రభుత్వానికి చేరబోతున్నాయి. దుకాణాన్ని బట్టి లైసెన్స్ ఫీజు రూ.50 లక్షల నుంచి రూ.90 లక్షల వరకు ఉంది. ఐదు వేల నుంచి 10 వేల జనాభా వున్న ప్రాంతాల్లో ఎక్సైజ్ ట్యాక్స్ రూ.50 లక్షలు, పది వేల నుంచి 50 వేలు జనాభా వున్న ప్రాంతాల్లో రూ.55 లక్షలు, 50 వేల నుంచి లక్ష జనాభా వున్న ప్రాంతాల్లో రూ.60 లక్షలు, లక్ష నుంచి రెండు లక్షల జనాభా వున్న ప్రాంతాల్లో రూ.65 లక్షలు ఇలా జనాభా ప్రాతిపదికన లైసెన్స్ ధరలు నిర్ణయించారు. ఇది ఏడాదికి మాత్రమే. మరుసటి ఏడాది ప్రభుత్వం నిర్ణయించిన ధరలను మళ్లీ ప్రకటిస్తారు. ఈ నెల తొమ్మిదో తేదీతో దరఖాస్తుల స్వీకరణ ముగుస్తుంది. 11న లాటరీ తీసి షాపులు కేటాయిస్తారు. దుకాణాలను దేవాలయాలు, పాఠశాలలు వంటి వాటికి వంద మీటర్ల దూరంలో ఏర్పాటు చేసుకోవాలి. ఏలూరు జిల్లా నూజివీడు, ఏలూరు, కైకలూరు పరిధిలో మద్యం దుకాణాల కోసం అనేక మంది యుద్ధంలో తలపడుతున్నారు. పైకి అంతా సజావుగా సాగుతున్నట్టే అనిపిస్తున్నా లోలోన టెన్షన్ నెలకొంది. కొల్లేరు ప్రాంతానికి చెందిన కొందరు కొన్ని దుకాణాలనైనా దక్కించుకోవాలని ఆరాటపడుతున్నారు. ఏలూరు నగరంలో దరఖాస్తుల సంఖ్య భారీగా పెరగగలదని అంచనా వేస్తున్నారు. ఏలూరు కార్పొరేషన్, రూరల్ పరిధిలో ఉన్న 26 దుకాణాల్లో వ్యాపారం మస్తుగా ఉంటుందని కొందరు ఓ అంచనాకు వచ్చేసరికి ఆ మేరకే సిండికేట్‌గా మారే ప్రయత్నం చేస్తున్నారు. అధికార పక్షం అండదండల ఉంటేనే ఈ వ్యాపారం సజావుగా సాగుతుందన్న వాస్తవానికి దగ్గరగా వెళ్ళి తీరాల్సిందేనని ఇంకొందరు భావిస్తున్నారు. కొందరి నేతలతో సంప్రదింపులు చేస్తున్నారు.

ఏలూరు ఏఎస్పీగా సూర్యచంద్రరావు

ఏలూరు క్రైం, అక్టోబరు 4 : సీఐడీ విభాగం అదనపు ఎస్పీ ఎస్.సూర్యచంద్రరావును ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్)గా నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. 1989 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన ఆయన జిల్లాలోని పలు ప్రాంతాల్లో పనిచేశారు. అనేక కేసులను ఛేదించి పోలీస్‌శాఖలో మంచి పేరు తెచ్చుకున్నారు. ఎస్ఈబీ ఏఎస్పీగా పనిచేసి అనేక పేకాట స్థావరాలపై అక్రమ మద్యం, అక్రమ ఇసుక రవాణాపై దాడులు నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో డీజీపీ ద్వారా అవార్డులు పొందారు. అనంతరం ఆయనను సీఐడీ విభాగం అదనపు ఎస్పీగా నియమించారు. తిరిగి జిల్లా ఏఎస్పీ నియమించారు. ఆయన శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టనున్నారు.

పారిశ్రామిక వెనుకబాటు

- పశ్చిమలో ఐదేళ్లుగా ఈ రంగం కుదేలు
- ఏపీఐఐసీ చైర్మన్‌గా రామరాజు నియామకం.. నేడు బాధ్యతల స్వీకరణ
- జిల్లాలో పరిశ్రమలకు మార్గం సుగమం

(భీమవరం-ఆంధ్రజ్యోతి)



ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్‌గా టీడీపీ జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు శనివారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఉండి ఎమ్మెల్యే సీటును త్యాగం చేయడంతో పార్టీ అధినేత చంద్రబాబు రామరాజుకు ఈ బాధ్యతలు అప్పగించారు. ఐదేళ్లుగా పారిశ్రామికంగా వెనుకబడిన పశ్చిమ ఈ నియామకంతో ప్రగతి సాధిస్తుందని జిల్లా వాసులు భావిస్తున్నారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి తగిన వసతులున్నాయి. ప్రధానంగా ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్‌ల ఏర్పాటుకు ఆస్కారం ఉంది. అందుకు తగ్గ ఉత్పత్తులు మెండుగా ఉన్నాయి. ఆక్వా రంగంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ల ఏర్పాటుకు మంచి అవకాశంగా భావిస్తున్నారు. ఇప్పటికే ప్రైవేటు రంగంలో ఎగుమతుల కేంద్రా లు విస్తరించాయి. రాయితీతో మరిన్ని యూనిట్‌లు ఏర్పాటుకు రామరాజుతో సాధ్యపడనుంది. మరోవైపు ధాన్యం ఉత్పత్తులు జిల్లాలో మెండుగా ఉన్నాయి. సార్వా, దాళ్వా సాగులో వరి ఉత్పత్తి అవుతోంది. వరి రంగంలోనూ ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్‌లకు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రయత్నాలు సాగాయి. ప్రధానంగా రైస్‌బ్రాన్ ఆయిల్ యూనిట్ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేశారు. అవి నెరవేరలేదు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశ్రామిక రంగం పూర్తిగా దెబ్బతింది. జిల్లాలో ఆక్వా రంగం కుదేలైంది. రైతులు దెబ్బ తిన్నారు. ప్రాసెసింగ్ యూనిట్‌లు నష్టాల్లో కూరుకుపోయాయి. ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం కరువైంది. మరోవైపు పారిశ్రామిక పట్టణంలో గుర్తింపు పొందిన తణుకు పట్టణం విస్తరణ నిలిచిపోయింది.

కూటమిలో రాయితీలో

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశ్రామిక రాయితీలు మెరుగయ్యాయి. ఇటీవల పారిశ్రామిక రంగంలో దాదాపు రూ.3.8 కోట్లు ప్రభుత్వం రాయితీ మంజూరు చేసింది. చిన్న పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం ఇచ్చింది. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అండదండలుగా ఉంటోంది. రైస్ మిల్లింగ్ పరిశ్రమ కష్టాల్లో ఉంది. వైసీపీ ప్రభుత్వంలో సవ్యంగా బిల్లులు ఇవ్వలేదు. పెండింగ్ బిల్లుల మంజూరుకు కమీషన్‌లు గుంజుకున్నారు. రైస్ మిల్లింగ్ పరిశ్రమ వృద్ధిపైనే జిల్లా రైతుల పురోగతి ఆధారపడి ఉంటుంది. ఆక్వా వ్యర్థాలతో ప్రోటీన్ తయారు చేసేలా గతంలో జిల్లా అధికారులు సమగ్ర ప్రాజెక్ట్ నివేదికను సిద్ధం చేశారు. కూటమి రాకతో మళ్లీ కదలిక వస్తుందని ఆశిస్తున్నారు.

భీమవరం పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం.12(1744533)/2019/డి.1 — తేది.03.10.2024

భీమవరం పురపాలక సంఘ పట్టణ పరిధి పురపాలక సంఘములో టెండరు నోటీసు నెం.13(1-4) /BHI/ జనరల్ / 2024-25/ E1 & షార్టు టెండరు నోటీసు నెం.13(5-13) /BHI/ జనరల్/ 2024-25/ E1/ E2 లోని జనరల్ ఫండ్స్ నుండి **13 పనులకు** సంబంధించి **రూ.137.72 లక్షలకు** గాను ఇ-ప్రోక్యూర్‌మెంటు ద్వారా టెండర్లు జి.వో.ఎమ్.ఎస్. నెం:94 లేక దానిపై ఇతర అనుబంధ జి.వో.ల ప్రకారం రిజిష్టరు కాంట్రాక్టర్ల నుండి కోరబడుచున్నవి. మిగిలిన వివరములు ఇ-ప్రోక్యూరుమెంటు మార్కెట్టు www.tender.apeprocurement.gov.in లేదా కమీషనరు, భీమవరం పురపాలక సంఘం, ప.గో.జిల్లా (సెల్:9849905813, 9849906540) వారిని సంప్రదించగలరు.

కమీషనర్
భీమవరం పురపాలక సంఘం

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

గాయిత్రీదేవి అలంకరణలో భక్తులకు దర్శనం





అమ్మవారిని దర్శించుకున్న యాళ్ళ సుబ్బారావు, కల్యాణి దంపతులు

గణపవరం, అక్టోబరు 4: గణపవరం మండలంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గణపవరంలోని బాలయ్య చెరువు వద్ద కంచికామక్షి కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవార్లు గాయిత్రీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ తెలగారెడ్డి బాబి దంపతులు పాల్గొని తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మల్లపురాజుపేటలో అమ్మవార్లను జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి యాళ్ళ సుబ్బారావు, మాజీ సర్పంచ్ యాళ్ళ కల్యాణి దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.కన్యకాపరమేశ్వరి వర్తకసంఘ భవనంలో అమ్మవారు గాయిత్రీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.



ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజును సత్కరించిన ఉండి సర్పంచ్ తదితరులు

ఉండి గ్రామాభివృద్ధికి పూర్తిగా సహకరిస్తా

ఉండి, అక్టోబర్ 4 : ఉండి గ్రామాభివృద్ధికి పూర్తిగా సహకరిస్తానని ఎమ్మెల్యే కనుమూరు రఘురాకృష్ణరాజు అన్నారు. శుక్రవారం ఉండి సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జి, పలువురు పంచాయతీ పాలకవర్గం సభ్యులు ఎమ్మెల్యేను కలిసి పూల బొకే అందించి అభినందనలు తెలిపారు. ఉండి గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పలువురు సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి స్వాములకు ఉచిత అల్పాహారం భిక్ష

ఆకివీడురూరల్, అక్టోబరు 4 : కుప్పనపూడి గ్రామంలోని అయప్పస్వామి మాలాధారులకు శనివారం నుంచి ఉచితంగా అల్పాహారం, భిక్ష ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు గురుస్వామి నూకల రాందాసు తెలిపారు. ప్రతి ఏటా మాదిరిగా అయ్యప్పస్వామి, శివస్వామి, భవానీ మాలాధారులకు ఉచితంగా భిక్ష, అల్పాహారం శ్రీముత్యాల మాణిక్యం, రమాకాంతమ్మ కల్యాణ మండపంలో అందజేస్తున్నారు. డిసెంబరు 20వ తేదీ వరకు ఏర్పాట్లు చేశామన్నారు.

రంగసాయికి ఉత్తమసేవా అవార్డు అందజేత

భీమవరంటౌన్, అక్టోబరు 4 : ఇటీవల స్వచ్ఛతా హీ సేవ ప్రభుత్వ కార్యక్రమంలో గాంధీ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రభుత్వ ఉత్తమ సేవా అవార్డులను అందించారని సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి తెలిపారు. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యేలు పులపర్తి రామాంజనేయులు, కనుమూరి రఘురామకృష్ణరాజు, పితాని సత్యనారా యణ, జేసీ టి.రాహుల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందించి సత్కరించారని తెలిపారు.

'పవన్‌కల్యాణ్ మత రాజకీయాలు దుర్మార్గం'

భీమవరంటౌన్, అక్టోబరు 4 : ఎన్నికలకు ముందు మతాల ప్రస్తావన లేని రాజకీయాలు చేస్తానని ప్రకటించి అధికారంలోకి వచ్చి రాష్ట్ర డిప్యూటీ సీఎంగా ఉంటూ మత రాజకీయాలు చేయడం దుర్మార్గం అని కేవీపీఎస్ జిల్లా కమిటీ విమర్శించింది. అధ్యక్షుడు బత్తుల విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కె.క్రాంతిబాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు కులం, మతం లేని రాజకీయం చేస్తామని, ప్రకటించారని తెలిపారు. అధికారంలోకి వచ్చాక మాట మార్చారన్నారు. ఉప ముఖ్యమంత్రిగా తిరుపతికి రాలేదని ఒక మత ప్రతినిధిగా వచ్చానని అనడం ద్వారా ఉప ముఖ్యమంత్రి పదవిని అవమా నపరచడమేనన్నారు.

ఆకివీడు ఎంపీడీవో సుహాసిని బాధ్యతల స్వీకరణ

ఆకివీడు, అక్టోబరు 4 : ఆకివీడు ఎంపీడీవోగా దయాల సుహాసిని శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పోడూరు నుంచి ఆకివీడు బదిలీపై వచ్చారు. ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఇప్పటివరకు పనిచేసిన ఈవోపీఆర్డీ సుబ్బారావు ఆమెకు బాధ్యతలు అప్పగించారు. ఆమెకు ముందు పనిచేసిన ఎంపీడీవో కందుల వాణి లింగపాలెం బదిలీపై వెళ్ళారు.



తుదిశ్వాస వరకు టీడీపీయే : మోటుపల్లి రాజు

ఆకివీడు రూరల్, అక్టోబరు 4 : తన తుది శ్వాస వరకు తెలుగుదేశం పార్టీయేనని తెలుగు రైతు రాష్ట్ర మాజీ కార్యదర్శి మోటుపల్లి రాజు అన్నారు. శుక్రవారం స్వగ్రామమైన కుప్పనపూడిలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తాను 1983 నుంచి పార్టీలో ఉన్నానని, 1993 నుంచి 2023 వరకు గ్రామపార్టీ అధ్యక్షుడిగా వ్యవహరించానని ఆరోగ్యం సహకరించక పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనలేకపోవడం, తనకు శస్త్ర చికిత్స జరిగినప్పుడు గ్రామపర్యటనలో ఉన్న వైసీపీ నాయకులు పరామర్శిస్తే దానిని సాకుగా చూపి అపవాదులు వేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ఎన్నికలలో తనను కలవనివ్వకుండా ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజును మభ్యపెట్టారని అన్నారు. ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు అనేక మంచి పనులు చేస్తూ ప్రజల గుండెలలో చిరస్థాయిలో చోటు సంపాదిస్తున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా టీడీపీని విడిచిపెట్టేది లేదన్నారు.

తపాలశాఖ వారోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

భీమవరంటౌన్, అక్టోబరు 4 : కేంద్ర ప్రభుత్వ శాఖల్లో తపాలా శాఖ చాలా కీలకమైనదని, పోస్టల్ శాఖలో ప్రజలకు సంక్షేమ పథకాలు అనేకం ఉన్నాయని భీమవర హెడ్ పోస్టు మాస్టర్ పొలమూరి రాజు అన్నారు. భీమవరం ప్రధాన తపాల కార్యాయలంలో శ్రీవిజ్ఞానవేదిక, తపాల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ తపాల శాఖ దినోత్సవ వేడుకల బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 9 నుంచి 16వ తేదీ వరకు వారోత్సవాలను నిర్వహిస్తామన్నారు. పీఆర్వో సత్యనారాయణ, సూపర్ వైజర్ లెలిన్ పోస్టల్ విధి విధానాలను వివరించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 38 ఏళ్లగా తపాలా శాఖతో కలిసి వారోత్సవాలను నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు పోటీలు, స్టాంపులు, నాణేల ప్రదర్శన, 16న ఉత్తమ పోస్టల్ అధికారులకు సత్కారాలు చేస్తామని తెలిపారు. అరసవల్లి సుబ్రహ్మణ్య, భట్టిప్రోలు శ్రీనివాసరావు, ఎస్కే చాన్ బాషా, పెండ్యాల సరిత, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు

డ్రంకెన్ డ్రైవ్ కేసులో పలువురికి జరిమానా

భీమవరం క్రైం, అక్టోబరు 4 : బహిరంగంగా మద్యం తాగడం కానీ, మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని టూటౌన్ సీఐ జి.కాళీచరణ్ అన్నారు. ఈనెల 2వ తేదీన చినఅమిరంలో రాత్రి సుమారు పది గంటల సమయంలో మద్యం తాగి బైక్ నడుపుతున్న పి. శ్రీనును ఆపి తనిఖీ చేపట్టారు. అనంతరం శుక్రవారం భీమవరం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రూ.పదివేలు జరిమానాను విధించింది. పలు ప్రదేశాలలో బహిరంగంగా మద్యం తాగుతున్న ముగ్గురికి ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున జరినామాను విధించారని సీఐ తెలిపారు.

ఎంపీడీవోగా బేబి శ్రీలక్ష్మి బాధ్యతల స్వీకరణ

గణపవరం, అక్టోబరు 4: గణపవరం ఎంపీడీవోగా బేబిశ్రీలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. కొయ్యలగూడెం ఎంపీడీవోగా పనిచేస్తూ బదిలీపై గణపవరం వచ్చారు. ఇప్పటివరకు ఎంపీడీవోగా పని చేసిన సూర్యనారాయణ కోనసీమ జిల్లాకు బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా వారిని కార్యదర్శులు సన్మానించారు.



















బాలా త్రిపురసుందరీగా భీమవరం మావుళ్ళమ్మ ఉత్సవమూర్తి.. ధనలక్ష్మి అలంకరణలో శారదాదేవి.. ఆకివీడులో పెద్దింట్లమ్మ.. కాళ్ళకూరు వెంకన్న ఆలయంలో ధాన్యలక్ష్మీ అలంకరణలో అమ్మవారు... భీమవరంలో బాలా త్రిపురసుందరీగా ఆదిలక్ష్మి అమ్మవారు

జై దుర్గాభవానీ

- రెండో రోజు కొనసాగిన శరన్నవరాత్రులు
- పలు అలంకరణల్లో అమ్మవార్ల దర్శనం

భీమవరంటౌన్, అక్టోబరు 4 : దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా భీమవరం పట్టణంలోని పలు దేవస్థానంలోని అమ్మవార్ల భక్తులతో పలు రూపాల్లో దర్శనమిచ్చారు. భీమవరం మావుళ్ళమ్మ అమ్మవారిని బాలా త్రిపురసుందరి దేవిగా దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకుడు ఉత్సవ మూర్తికి పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారికి లక్ష కుంకుమార్చన నిర్వహించారు. మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రులలో భాగంగా అమ్మవారిని ఉండి ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణరాజు శుక్రవారం దర్శించుకున్నారు. శ్రీరాంపురంలోని జగన్మాత కనకదుర్గమ్మను లలితా త్రిపుర సుందరీ దేవిగా, మెంటేవారి తోటలోని విజయకనకదుర్గా శ్రీచక్ర సహిత బాలాత్రిపుర సుందరిదేవి అమ్మవారిని గాయత్రిదేవిగా అలంకరణ చేశారు. గునుపూడిలోని సోమేశ్వరస్వామి ఆలయంలోని పార్వతీ అమ్మవారిని బాలా త్రిపుర సుందరిదేవిగా అలంకరణ చేశారు. భీమేశ్వరస్వామి ఆలయంలో మహిషాసుర మర్ధిని అమ్మవారు బాలా త్రిపురసుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు.

● కాళ్ళ, అక్టోబరు 4 : దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా కాళ్ళకూరు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం ధాన్యలక్ష్మీ అమ్మవారిగా శ్రీలక్ష్మీ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆకివీడు మండలం పెదకాపవరం గ్రామస్తులు కఠారి రామకష్ణ, ధనలక్ష్మీ దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

● ఆకివీడు : దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం పెద్దింట్లమ్మ భక్తులకు గాయత్రీదేవిగా దర్శనమిచ్చారు. వనువులమ్మ, గంగానమ్మ-మద్దిరావమ్మ, కనకదుర్గమ్మలు భక్తులకు ప్రత్యేక దర్శనమిచ్చారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.

ధనలక్ష్మి అమ్మవారుగా శారదాదేవి

భీమవరం టౌన్ : భీమవరం రెస్టహౌస్ రోడ్డులోని శంకర మఠంలో కొలువైన శారదాదేవి అమ్మవారిని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ధనలక్ష్మి దేవిగా అలంకరణ చేశారు. దేవి శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా అమ్మవారికి ఆలయ ధర్మకర్తలు వబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు, భ్రమరాంబ దంపతుల పర్యవేక్షణలో ఘంటసాల దీక్షిత్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కరెన్సీ నోట్లతో ప్రత్యేక అలంకరణ చేశారు.

వరద బాధితులకు రూ.లక్ష విరాళం



ఎమ్మెల్యే అంజిబాబుకు విరాళం అందిస్తున్న దాత

భీమవరం టౌన్, అక్టోబరు 4 :విజయవాడ వరద బాధితులకు దాతల సహకారం అద్వితీయ మని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భీమవరానికి చెందిన పెన్మెత్స వెంకటేశ్వర రాజు (పీవీ ఎంటర్ ప్రైజెస్) లక్ష రూపాయలను ఎమ్మెల్యే అంజిబాబుకు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా దాతలను ఆయన అభినందించారు. పొత్తూరి బాపిరాజు, బండి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మండల సమాఖ్య ఏపీఎంగా శేషవేణి బాధ్యతలు

ఆకివీడు, అక్టోబరు 4 : ఆకివీడు మండల సమాఖ్య ఏపీఎంగా గాలి శేషవేణి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఉండి మండలం నుంచి ఆకివీడు బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన జక్కంపూడి నాగభూషణం నాయుడు నరసాపురం బదిలీపై వెళ్లారు.

సొంత భవనంలోకి గ్రామ సచివాలయం

మొగల్తూరు, అక్టోబరు 4 : మొగల్తూరు పంచాయతీ నాలుగో గ్రామ సచివాలయం భవానీ కాలనీలోని సొంత భవనంలోకి శుక్రవారం మార్పు చేశామని కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసినప్పటి నుంచి మొగల్తూరు పాతకాలువ సెంటర్‌లోని సొసైటీ భవనంలో కార్యాలయం నిర్వహించారు.















జై దుర్గమ్మ

▸▸ రెండోరోజు శరన్నవరాత్రులు

పాలకొల్లు అర్బన్, అక్టోబరు 4 : శరన్నవ రాత్రుల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాలు, ఆలయాల్లో వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, రాత్రి అమ్మవారిని గాయత్రి దేవిగా ప్రత్యేకంగా అలంకరించారు. ఈవో శ్రీనివాసరావు ఆలయ అర్చకులు పాల్గొన్నారు. మహిళలు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

● వాసవీ ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో చిన్నగోపురం వీధిలోని కల్యాణ మండపంలో అమ్మవారిని ధనలక్ష్మిగా ప్రత్యేకంగా అలంకరించారు. నిట్టల కామేశ్వర శర్మ బ్రహ్మత్వంలో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. లలిత సహస్ర నామ పారాయణం చేశారు. వాసవీ సంఘ సభ్యులు మామిడి వెంకటేశ్వరరావు, ప్రవీణ్ బాను, బాపిరాజు, కారుమూరి రామలింగేశ్వరరావు, లక్ష్మీ కనక దుర్గ, పాల్గొన్నారు. యడ్ల బజారులోని కనక దుర్గమ్మ ఆలయంలో మహిళలు కుంకుమ పూజలు చేశారు. శంభేశ్వర స్వామి ఆలయంలోనూ రత్నామాంబ దేవిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.


ధనలక్ష్మి అలంకరణలో వాసవీ మాత

అమ్మవారిని దర్శించుకున్న మంత్రి నిమ్మల ..

క్షీరా రామలింగేశ్వర స్వామిని, శ్రీగాయత్రీ దేవిగా ప్రత్యేకంగా అలంకరించబడిన పార్వతి అమ్మవారి రాష్ట్ర మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు శుక్రవారం రాత్రి దర్శించుకున్నారు. ఈవో శ్రీనివాసరావు, అర్చకులు ఆలయ మర్యాదలతో మంత్రికి స్వాగతం పలికారు.

'మహా పురుషుడు శ్రీకృష్ణ దేవరాయలు'

పాలకొల్లు అర్బన్, అక్టోబరు 4 : ప్రపంచ దేశాలలో తెలుగు భాషకు, ఔన్నత్యానికి వైభవం తెచ్చిన మహాపురుషుడు శ్రీకృష్ణ దేవరాయలు అని పలువురు వక్తలు అన్నారు. స్థానిక రసధుని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం క్షత్రియ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో తెలుగు వైభవం అనే సాహిత్య రూపకాన్ని ప్రదర్శించారు. దీనిలో నారాయణ భట్టుగా గురు సహస్రావధాని డాక్టర్ కడిమెళ్ళ వరప్రసాద్, ప్రబంధ కవిగా డాక్టర్ అబ్బిరెడ్డి పేరయ్య నాయుడు, అవధాన కవయిత్రిగా డాక్టర్ బులుసు అపర్ణ, నాటక కవిగా చేగొండి వెంకటసత్యనారాయణమూర్తి, విప్లవ కవిగా ప్రముఖ వ్యాఖ్యాత చక్రావధానులు రెడ్డప్ప ధవేజీ పాల్గొని ఆసక్తికరంగా రూపకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమానికి సంస్థ అధ్యక్షుడు కొట్టి భాస్కర రావు అధ్యక్షత వహించగా, గౌరవాధ్యక్షుడు పెద్దిభోట్ల లక్ష్మీనారాయణ, కార్యదర్శి జయ దుర్గారావు, కోశాధికారి యర్రంశెట్టి వెంకటరత్నం, కార్యవర్గ సభ్యులు, క్షత్రియ సంక్షేమ పరిషత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం ఎంపీడీవోగా రామకృష్ణంరాజు బాధ్యతలు

నరసాపురం రూరల్, అక్టోబరు 4:నరసాపురం ఎంపీడీవోగా రామకృష్ణంరాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఉండ్రాజవరం మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ప్రస్తుతం ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేస్తున్న వీరభద్రరావు కార్యాలయ సూపరింటెండెంట్‌గా కొనసాగనున్నారు. గతంలో రామకృష్ణంరాజు ఇక్కడ సూపరిడెంటెండెంట్‌గా పనిచేసిన అనుభవం ఉంది. ఇటు ఈవోపీఆర్డీగా నాగేంద్రకుమార్ బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో, ఈవోఆర్డీలను పలు శాఖల అధికారులు, సచివాలయ, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

పెనుగొండ ఎంపీడీవో సూర్యనారాయణ..

పెనుగొండ : పెనుగొండ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన టి సూర్యనారాయణమూర్తిని పలువురు అధికారులు, కూటమి నాయకులు అభినందించారు. ఆయన వేలేరుపాడులో పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా పెనుగొండ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు.

పోడూరు ఎంపీడీవోగా మంగాకుమారి..

పోడూరు : పోడూరు ఎంపీడీవోగా బి.మంగాకుమారి శుక్రవారం ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ మండలంలో సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.





31 వరకు వినియోగదారుల మండలిలో సభ్యత్వ స్వీకారం

పాలకొల్లు అర్బన్, అక్టోబరు 4 : కేంద్ర, రాష్ట్ర మంత్రిత్వ శాఖ, పౌర సరఫరాల శాఖల ఆదేశాల మేరకు ప్రతీ ఏటా అక్టోబరు నెలలో వినియోగ దారుల మండలి సభ్యత్వాలను నమోదు చేస్తారని వినియోదారుల మండలి పాలకొల్లు శాఖ ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల వీరాస్వామి నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సభ్యులుగా చేరదలచిన వారు ఈనెల 31వ తేదీ లోపుగా సంప్రదించాలని, వివరాలకు 94902 79387 నంబరులో సంప్రదించాలన్నారు.





రెవెన్యూ ఇన్‌చార్జి ఆర్‌ఐగా లక్ష్మీనారాయణ

నరసాపురం, అక్టోబరు 4: రెవెన్యూ ఇన్‌చార్జి ఆర్‌ఐగా మిరియాల లక్ష్మీనారాయణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు రుస్తుంబాద ఆర్‌ఐగా పని చేస్తున్నారు. ఇక్కడ పని చేస్తున్న యశోదను యలమంచిలి మండలానికి బదిలీ చేశారు. మరో సీనియర్ వీఆర్వో జయరాంకు కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ బాధ్యతలు స్వీకరించారు.





పేరుపాలెం రజకులపేటలో అమ్మవారు.. పెనుగొండలో గాయత్రిదేవిగా కన్యకాపరమేశ్వరి అమ్మవారు.. పోడూరు దేవస్థానంలో లలితా పారాయణం పూజలు

జై దుర్గాభవానీ

- రెండో రోజు కొనసాగిన శరన్నవరాత్రులు
- పలు అలంకరణల్లో అమ్మవార్ల దర్శనం

నరసాపురం టౌన్/మొగల్తూరు అక్టోబరు 4: తీర ప్రాంతంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవార్లు పలు రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. నరసాపురం స్టీమర్‌రోడ్‌లోని అమ్మవారు బ్రహ్మచారిణిదేవి రూపంలో, టేలర్‌పేటలో కామాక్షిదేవిలుగా దర్శనమిచ్చారు. పలువురు భక్తులు పీటల మీద కూర్చొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొగల్తూరు మండలం మొగల్తూరు కూరగాయల మార్కెట్‌లో హరే శ్రీనివాస భజన మండలి ఆధ్వర్యంలో కోలాట నృత్యప్రదర్శన చేశారు. ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ ఆలయంలో ముదునూరి రామకృష్ణంరాజు, ఉద్దరాజు రాఘవేంద్ర దంపతులచే హోమం నిర్వహించారు.

● ఆచంట/పోడూరు/పెనుగొండ :ఆచంటలో పార్వతి అమ్మవారు గజలక్ష్మి దేవిగా దర్శనం ఇచ్చారు. పెదమల్లం మాచేనమ్మ అమ్మవారు గాయత్రిదేవిగా దర్శనం ఇచ్చారు. ఆలయ అధికారి ఆదిమూలం వెంకటసత్యనారాయణ, సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పోడూరు మండలం పోడూరులోని మూడేశ్వరస్వామి రాజేశ్వర స్వామి కేశవస్వామి వార్ల దేవస్థానంలో పూజలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం లలితా మహిళా సంఘం ఆధ్వర్యంలో లలితా పారాయణ పూజలు మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవస్థానం ఈవో గుబ్బల రామపెద్దింట్లరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. పెనుగొండలోని నగరేశ్వర మహిషాసుర మర్దిని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అరవుర అమ్మవార్ల అయిన మహిషాసుర మర్దని, వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవార్లు, శ్రీ రాజ రాజేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. పెనుగొండ వాసవీ ధామ్‌లో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు రెండో రోజు గాయత్రిదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు.

ఎంపీడీవోగా ఉమామహేశ్వరరావు బాధ్యతలు



ఎస్ఎస్ ఉమా మహేశ్వరరావు

పాలకొల్లు రూరల్, అక్టోబరు 4 : పాలకొల్లు మండల పరిషత్ అధికారిగా ఎస్ఎస్ ఉమామహేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసేన సంగాని వెంకటేశ్వరరావు బదిలీ అయ్యారు. సార్వత్రిక ఎన్నికల వరకు ఎంపీడీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ అధికారిగా ఆయన పనిచేశారు. ఈ సందర్భంగా ఆయనను ఎంపీపీ కనకలక్ష్మి, శాగ సత్యనారాయణ, ఏడుకొండలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, సిబ్బంది అభినందించారు.

ఇరిగేషన్ డీఈగా వెంకటనారాయణ

నరసాపురం రూరల్ : నరసాపురం సబ్‌డివిజన్ ఇరిగేషన్ డీఈగా వెంకటనారాయణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన పోలంవరం నుంచి బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ డీఈగా పని చేసిన అనుభవం ఉంది. ప్రస్తుతం ఇక్కడ పని చేసిన డీఈ శ్రీనివాసరావుకు జిల్లా డ్రైనేజీ ఈఈగా ఇన్‌చార్జి బాధ్యతలు చేపట్టారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఆయనను ఏఈలు, సిబ్బంది అభినందనలు తెలిపారు.



సిద్ధాంతంలో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలి

పెనుగొండ, అక్టోబరు 4 : కూటమి ప్రభుత్వం హామీ మేరకు ఉచిత ఇసుక విధానాన్ని తక్షణమే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరామ్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిద్ధాంతం రావిచెట్టు సెంటర్ వద్ద ఇసుక ర్యాంప్ రోడ్డులో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మండల కార్యదర్శి సూర్నీడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బలరామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఉచిత ఇసుక హామీని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక అందుబాటులో లేక తాపీ, వడ్రంగి, ప్లంబింగ్, ఎలక్ట్రికల్, రాడ్‌బెడ్డింగ్, వంటి 50 రకాల లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేక రోడ్డు పడ్డారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆదుకోవాలని లేని పక్షంలో ఉద్యమిస్తామన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్, కండెల్లి సోమరాజు, చింతకాయల బాబూరావు, కౌరు పెద్దిరాజు, కర్రి నాగేశ్వరరావు, పీవీ ప్రతాప్, బి.వాసుదేవరావు, జిల్లా కమిటీ సభ్యులు జక్కంశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పంట కాల్వల్లో కలుషిత నీరు అరికట్టాలి



ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న రంగారావు

నరసాపురం, అక్టోబరు 4: వేములదీవి పంట కాల్వల్లో కలుస్తున్న మురికినీరును అరికట్టాలంటూ శుక్రవారం ఆర్డీవో దాసిరాజుకు సర్పంచా ఛాంబర్ మాజీ అధ్యక్షుడు కూనపరెడ్డి రంగారావు వినతిపత్రం అందించారు. పట్టణం లోని చాలా డ్రెయినేజీల నీరు ఈ కాల్వలో కలవడం వల్ల ఇదే నీరును లక్ష్మణేశ్వరం ప్రాజెక్టులోకి ఎక్కిస్తున్నారన్నారు. సరైన ఫిల్టర్‌బెడ్‌లు లేకపోవడం వల్ల చాలామంది ప్రజలు కలుషిత నీరును తాగి అనారోగ్యాలబారిన పడుతున్నారన్నారు. ఈ నీటి కలవకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆర్డీవోకు విన్నవించారు. త్వరలో కాల్వను పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సొంత భవనంలోకి గ్రామ సచివాలయం

మొగల్తూరు, అక్టోబరు 4 : మొగల్తూరు పంచాయతీ నాలుగో గ్రామ సచివాలయం భవానీ కాలనీలోని సొంత భవనంలోకి శుక్రవారం మార్పు చేశామని కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసినప్పటి నుంచి మొగల్తూరు పాతకాలువ సెంటర్‌లోని సొసైటీ భవనంలో కార్యాలయం నిర్వహించారు.

















జై దుర్గమ్మ

- రెండోరోజు శరన్నవరాత్రులు

పాలకొల్లు అర్బన్, అక్టోబరు 4 : శరన్నవ రాత్రుల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాలు, ఆలయాల్లో వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, రాత్రి అమ్మవారిని గాయత్రి దేవిగా ప్రత్యేకంగా అలంకరించారు. ఈవో శ్రీనివాసరావు ఆలయ అర్చకులు పాల్గొన్నారు. మహిళలు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

- వాసవీ ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో చిన్నగోపురం వీధిలోని కల్యాణ మండపంలో అమ్మవారిని ధనలక్ష్మిగా ప్రత్యేకంగా అలంకరించారు. నిట్టల కామేశ్వర శర్మ బ్రహ్మత్వంలో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. లలిత సహస్ర నామ పారాయణం చేశారు. వాసవీ సంఘ సభ్యులు మామిడి వెంకటేశ్వరరావు, ప్రవీణ్ భాను,


ధనలక్ష్మి అలంకరణలో వాసవీ మాత

బాపిరాజు, కారుమూరి రామలింగేశ్వరరావు, లక్ష్మీ కనక దుర్గ, పాల్గొన్నారు. యడ్ల బజారులోని కనక దుర్గమ్మ ఆలయంలో మహిళలు కుంకుమ పూజలు చేశారు. శంభేశ్వర స్వామి ఆలయంలోనూ రత్నామాంబ దేవిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.

అమ్మవారిని దర్శించుకున్న మంత్రి నిమ్మల ..

క్షీరా రామలింగేశ్వర స్వామిని, శ్రీగాయత్రీ దేవిగా ప్రత్యేకంగా అలంకరించబడిన పార్వతి అమ్మవారి రాష్ట్ర మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు శుక్రవారం రాత్రి దర్శించుకున్నారు. ఈవో శ్రీనివాసరావు, అర్చకులు ఆలయ మర్యాదలతో మంత్రికి స్వాగతం పలికారు.

'మహా పురుషుడు శ్రీకృష్ణ దేవరాయలు'

పాలకొల్లు అర్బన్, అక్టోబరు 4 : ప్రపంచ దేశాలలో తెలుగు భాషకు, ఔన్నత్యానికి వైభవం తెచ్చిన మహాపురుషుడు శ్రీకృష్ణ దేవరాయలు అని పలువురు వక్తలు అన్నారు. స్థానిక రసధుని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం క్షత్రియ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో తెలుగు వైభవం అనే సాహిత్య రూపకాన్ని ప్రదర్శించారు. దీనిలో నారాయణ భట్టుగా గురు సహస్రావధాని డాక్టర్ కడిమెళ్ళ వరప్రసాద్, ప్రబంధ కవిగా డాక్టర్ అబ్బిరెడ్డి పేరయ్య నాయుడు, అవధాన కవయిత్రిగా డాక్టర్ బులుసు అపర్ణ, నాటక కవిగా చేగొండి వెంకటసత్యనారాయణమూర్తి, విప్లవ కవిగా ప్రముఖ వ్యాఖ్యాత చక్రావధానులు రెడ్డప్ప ధవేజీ పాల్గొని ఆసక్తికరంగా రూపకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమానికి సంస్థ అధ్యక్షుడు కొట్టి భాస్కర రావు అధ్యక్షత వహించగా, గౌరవాధ్యక్షుడు పెద్దిభోట్ల లక్ష్మీనారాయణ, కార్యదర్శి జయ దుర్గారావు, కోశాధికారి యర్రంశెట్టి వెంకటరత్నం, కార్యవర్గ సభ్యులు, క్షత్రియ సంక్షేమ పరిషత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం ఎంపీడీవోగా రామకృష్ణంరాజు బాధ్యతలు

నరసాపురం రూరల్, అక్టోబరు 4:నరసాపురం ఎంపీడీవోగా రామకృష్ణంరాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఉండ్రాజవరం మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ప్రస్తుతం ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేస్తున్న వీరభద్రరావు కార్యాలయ సూపరింటెండెంట్‌గా కొనసాగనున్నారు. గతంలో రామకృష్ణంరాజు ఇక్కడ సూపరిడెంటెండెంట్‌గా పనిచేసిన అనుభవం ఉంది. ఇటు ఈవోపీఆర్డీగా నాగేంద్రకుమార్ బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో, ఈవోఆర్డీలను పలు శాఖల అధికారులు, సచివాలయ, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

పెనుగొండ ఎంపీడీవో సూర్యనారాయణ..

పెనుగొండ : పెనుగొండ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన టి సూర్యనారాయణమూర్తిని పలువురు అధికారులు, కూటమి నాయకులు అభినందించారు. ఆయన వేలేరుపాడులో పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా పెనుగొండ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు.

పోడూరు ఎంపీడీవోగా మంగాకుమారి..

పోడూరు : పోడూరు ఎంపీడీవోగా బి.మంగాకుమారి శుక్రవారం ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ మండలంలో సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

31 వరకు వినియోగదారుల

మండలిలో సభ్యత్వ స్వీకారం

పాలకొల్లు అర్బన్, అక్టోబరు 4 : కేంద్ర, రాష్ట్ర మంత్రిత్వ శాఖ, పౌర సరఫరాల శాఖల ఆదేశాల మేరకు ప్రతీ ఏటా అక్టోబరు నెలలో వినియోగ దారుల మండలి సభ్యత్వాలను నమోదు చేస్తారని వినియోదారుల మండలి పాలకొల్లు శాఖ ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల వీరాస్వామి నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సభ్యులుగా చేరదలచిన వారు ఈనెల 31వ తేదీ లోపుగా సంప్రదించాలని, వివరాలకు 94902 79387 నంబరులో సంప్రదించాలన్నారు.







రెవెన్యూ ఇన్‌చార్జి ఆర్‌ఐగా లక్ష్మీనారాయణ

నరసాపురం, అక్టోబరు 4: రెవెన్యూ ఇన్‌చార్జి ఆర్‌ఐగా మిరియాల లక్ష్మీనారాయణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు రుస్తుంబాద ఆర్‌ఐగా పని చేస్తున్నారు. ఇక్కడ పని చేస్తున్న యశోదను యలమంచిలి మండలానికి బదిలీ చేశారు. మరో సీనియర్ వీఆర్వో జయరాంకు కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ బాధ్యతలు స్వీకరించారు.



పేరుపాలెం రజకులపేటలో అమ్మవారు.. పెనుగొండలో గాయత్రిదేవిగా కన్యకాపరమేశ్వరి అమ్మవారు.. పోడూరు దేవస్థానంలో లలితా పారాయణం పూజలు

జై దుర్గాభవానీ

- రెండో రోజు కొనసాగిన శరన్నవరాత్రులు
- పలు అలంకరణల్లో అమ్మవార్ల దర్శనం

నరసాపురం టౌన్/మొగల్తూరు అక్టోబరు 4: తీర ప్రాంతంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవార్లు పలు రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. నరసాపురం స్టీమర్‌రోడ్‌లోని అమ్మవారు బ్రహ్మచారిణిదేవి రూపంలో, టేలర్‌పేటలో కామాక్షిదేవిలుగా దర్శనమిచ్చారు. పలువురు భక్తులు పీటల మీద కూర్చొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొగల్తూరు మండలం మొగల్తూరు కూరగాయల మార్కెట్‌లో హరే శ్రీనివాస భజన మండలి ఆధ్వర్యంలో కోలాట నృత్యప్రదర్శన చేశారు. ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ ఆలయంలో ముదునూరి రామకృష్ణంరాజు, ఉద్దరాజు రాఘవేంద్ర దంపతులచే హోమం నిర్వహించారు.

● ఆచంట/పోడూరు/పెనుగొండ :ఆచంటలో పార్వతి అమ్మవారు గజలక్ష్మి దేవిగా దర్శనం ఇచ్చారు. పెదమల్లం మాచేనమ్మ అమ్మవారు గాయత్రిదేవిగా దర్శనం ఇచ్చారు. ఆలయ అధికారి ఆదిమూలం వెంకటసత్యనారాయణ, సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పోడూరు మండలం పోడూరులోని మూడేశ్వరస్వామి రాజేశ్వర స్వామి కేశవస్వామి వార్ల దేవస్థానంలో పూజలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం లలితా మహిళా సంఘం ఆధ్వర్యంలో లలితా పారాయణ పూజలు మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవస్థానం ఈవో గుబ్బల రామపెద్దింట్లరావు ఏర్పాట్లును పర్యవేక్షించారు. పెనుగొండలోని నగరేశ్వర మహిషాసుర మర్ధిని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అరవుర అమ్మవార్ల అయిన మహిషాసుర మర్ధని, వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవార్లు, శ్రీ రాజ రాజేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. పెనుగొండ వాసవీ ధామ్‌లో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు రెండో రోజు గాయత్రిదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు.

ఎంపీడీవోగా ఉమామహేశ్వరరావు బాధ్యతలు



ఎస్ఎస్ ఉమా మహేశ్వరరావు

పాలకొల్లు రూరల్, అక్టోబరు 4 : పాలకొల్లు మండల పరిషత్ అధికారిగా ఎస్ఎస్ ఉమామహేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసేన సంగాని వెంకటేశ్వరరావు బదిలీ అయ్యారు. సార్వత్రిక ఎన్నికల వరకు ఎంపీడీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ అధికారిగా ఆయన పనిచేశారు. ఈ సందర్భంగా ఆయనను ఎంపీపీ కనకలక్ష్మి, శాగ సత్యనారాయణ, ఏడుకొండలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, సిబ్బంది అభినందించారు.

ఇరిగేషన్ డీఈగా వెంకటనారాయణ

నరసాపురం రూరల్ : నరసాపురం సబ్‌డివిజన్ ఇరిగేషన్ డీఈగా వెంకటనారాయణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన పోలంవరం నుంచి బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ డీఈగా పని చేసిన అనుభవం ఉంది. ప్రస్తుతం ఇక్కడ పని చేసిన డీఈ శ్రీనివాసరావుకు జిల్లా డ్రైనేజీ ఈఈగా ఇన్‌చార్జి బాధ్యతలు చేపట్టారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఆయనను ఏఈలు, సిబ్బంది అభినందనలు తెలిపారు.



సిద్ధాంతంలో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలి

పెనుగొండ, అక్టోబరు 4 : కూటమి ప్రభుత్వం హామీ మేరకు ఉచిత ఇసుక విధానాన్ని తక్షణమే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరామ్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిద్ధాంతం రావిచెట్టు సెంటర్ వద్ద ఇసుక ర్యాంప్ రోడ్డులో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మండల కార్యదర్శి సూర్నీడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బలరామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఉచిత ఇసుక హామీని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక అందుబాటులో లేక తాపీ, వడ్రంగి, ప్లంబింగ్, ఎలక్ట్రికల్, రాడ్‌బెడ్డింగ్, వంటి 50 రకాల లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేక రోడ్డు పడ్డారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆదుకోవాలని లేని పక్షంలో ఉద్యమిస్తామన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్, కండెల్లి సోమరాజు, చింతకాయల బాబూరావు, కౌరు పెద్దిరాజు, కర్రి నాగేశ్వరరావు, పీవీ ప్రతాప్, బి.వాసుదేవరావు, జిల్లా కమిటీ సభ్యులు జక్కంశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పంట కాల్వల్లో కలుషిత నీరు అరికట్టాలి



ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న రంగారావు

నరసాపురం, అక్టోబరు 4: వేములదీవి పంట కాల్వల్లో కలుస్తున్న మురికినీరును అరికట్టాలంటూ శుక్రవారం ఆర్డీవో దాసిరాజుకు సర్పంచా ఛాంబర్ మాజీ అధ్యక్షుడు కూనపరెడ్డి రంగారావు వినతిపత్రం అందించారు. పట్టణం లోని చాలా డ్రెయినేజీల నీరు ఈ కాల్వలో కలవడం వల్ల ఇదే నీరును లక్ష్మణేశ్వరం ప్రాజెక్టులోకి ఎక్కిస్తున్నారన్నారు. సరైన ఫిల్టర్‌బెడ్‌లు లేకపోవడం వల్ల చాలామంది ప్రజలు కలుషిత నీరును తాగి అనారోగ్యాలభారిన పడుతున్నారన్నారు. ఈ నీటి కలవకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆర్డీవోకు విన్నవించారు. త్వరలో కాల్వను పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మంత్రి లోకేశ్‌ను కలిసిన బాబ్జి



మంత్రి లోకేశ్‌తో వలవల బాబ్జి

తాడేపల్లిగూడెం అర్బన్, అక్టోబరు 4 : మంత్రి నారా లోకేశ్‌ను అమరావతిలోని ఆయన నివాసం వద్ద శుక్రవారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి మర్యాద పూర్వకంగా కలిశారు. తాడేపల్లిగూడెంలో నిర్మిస్తున్న టీడీపీ కార్యాలయం ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్‌ను ప్రారంభోత్సవానికి పంపిస్తానని తెలిపారన్నారు. నియోజకవర్గంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్ళినట్లు బాబ్జి తెలిపారు.



తణుకులో శ్రీమహాలక్ష్మిగా వాసవీమాత.. బ్రహ్మచారిణిగా వీరంపాలెం బాలాత్రిపుర సుందరి.. భైరాగిమఠంలో అమ్మవారు.. విశ్వదుర్గేశ్వరి ఆలయంలో అమ్మవారు

జై దుర్గాభవానీ

- రెండో రోజు కొనసాగిన శరన్నవరాత్రులు
- పలు అలంకరణల్లో అమ్మవార్ల దర్శనం

తణుకు, అక్టోబరు 4: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు దుర్గమ్మ పలు ఆలయాల్లో శ్రీమహాలక్ష్మిగా దర్శనమిచ్చారు. మండపాక యల్లారమ్మ, దువ్వ దానేశ్వరి, తణుకు వాసవీమాత ఆలయాల్లో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

• తాడేపల్లిగూడెం రూరల్:తాడేపల్లిగూడెం గ్రామదేవత బలుసులమ్మ ఆలయాన్ని శుక్రవారం నాలుగు టన్నుల పండ్లతో అలంకరించారు. యాపిల్, బత్తాయి, పుచ్చకాయ, కర్బూజ, డ్రాగన్ ఫ్రూట్, ద్రాక్ష తదితర 20 రకాల పండ్లతో అలంకరించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకుడు శ్రీరంగం అంజి, సభ్యులు పర్యవేక్షించారు.

• తాడేపల్లిగూడెం రూరల్, అక్టోబరు 4: వీరంపాలెం బాలాత్రిపుర సుందరి శుక్రవారం బ్రహ్మచారిణిగా భక్తులకు దర్శనమిచ్చారు. రూరల్ సీఐ రమేష్ పూజలు చేయగా ఆలయ వ్యవస్థాపకుడు గరిమెళ్ల వెంకట రమణ సిద్ధాంతి పర్యవేక్షించారు. బంగారుగూడెంలోని భవాని మాలధారులు ఏర్పాటుచేసిన బాలాత్రిపుర సుందరి పీఠంలో అమ్మవారిని గాయత్రిగా అలంకరించారు. మట్టా సత్యనారాయణ దంపతులు అమ్మవారికి పూజలు చేశారు.

• పెంటపాడు : కే.పెంటపాడు భైరాగిమఠం గోపాలస్వామి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని 17వ వార్డు విశ్వదుర్గేశ్వరిని గౌరీదేవిగా అలంకరించారు. ఉత్సవాలను టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రాంగణాన్ని చీరలతో అందంగా ముస్తాబు చేశారు. గౌరీదేవి వ్రతాలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్తిపాడు వై.జంక్షన్ వద్ద దుర్గమ్మకు ఈవో యాళ్ళ శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు, అలంకరణ చేశారు.



రహదారి పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

రహదారి పనులు నాణ్యతగా చేపట్టాలి

- ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం అర్బన్, అక్టోబరు 4:రహదారి నిర్మాణం నాణ్యతగా చేపట్టాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశించారు. పట్టణంలోని గణేష్ నగర్ నుంచి నన్నయ వర్సిటీ వరకు నిర్మిస్తున్న రహదారిని శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



టి.రామ్‌కుమార్ కమిషనర్

తణుకు, అక్టోబరు 4: తణుకు పురపాలక సంఘానికి స్వచ్ఛతా హీ సేవ అవార్డు దక్కింది. సీఎం చంద్రబాబు నుంచి తణుకు మున్సిపల్ కమిషనర్ టి. రామ్‌కుమార్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు రావడం మున్సిపల్ సిబ్బంది కృషికి తగిన ఫలితమని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలకు భిన్నంగా ఇక్కడ అన్ని కార్యక్రమాలు చేయడం వల్లే అవార్డు దక్కిందన్నారు. స్వచ్ఛతా కీ భాగీదారి విభాగంలో 2కె రన్ నిర్వహణ, స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించడం, మొక్కలు నాటడం, పట్టణంలో అన్ని సీటీయూ (క్లీన్‌నెస్ టార్గెట్ యూనిట్)లను శుభ్రం చేయించామని, పారిశుధ్య కార్మికులకు వైద్య శిబిరం నిర్వహించి మందులు అందజేయడం వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు.

అడ్వకేట్ యాక్టు అమెండ్‌మెంట్ బిల్లు నిలుపుదల చేయాలి



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

తణుకు, అక్టోబరు 4: అడ్వకేట్ యాక్టు అమెండ్‌మెంట్ బిల్లు 42ను నిలుపుదల చేయాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలూ) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం యూనియన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తణుకు బార్ అసోసియేషన్ వద్ద బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. జిల్లా కార్యదర్శి కామన మునిస్వామి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన



పుస్తక ప్రదర్శన ప్రారంభించిన ఎమ్మెల్సీ రవీంద్రనాథ్

తణుకు, అక్టోబరు 4: తెలుగు సాహితీ, సాంస్కృతిక రంగాల్లో ఎందరో గొప్ప కవుల రచనలు సేకరించి ముద్రించి ప్రజలకు అందిస్తున్న విశాలాంధ్ర ప్రచురణాలయం కృషి మరువలేనిదని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ అన్నారు. శుక్రవారం పాలిటెక్నిక్ కళాశాల వద్ద విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడారు. దారిదీపం సంపాదకుడు డీవీవీఎస్ వర్మ, సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు ప్రసంగించారు. డాక్టర్ బి.రమేష్‌చంద్రబాబు, సీపీఐ నాయకులు బొద్దాని నాగరాజు, నికిలే పుష్పకుమారి, సూరిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అత్తిలి ఎంపీడీవోగా శామ్యూల్

అత్తిలి, అక్టోబరు 4: అత్తిలి ఎంపీడీవోగా పి.శామ్యూల్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నుంచి ఆయన బదిలీపై వచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో ఎం. శ్రీనివాస్‌రావు నుంచి నూతన ఎంపీడీవో పి. శామ్యూల్ బాధ్యతలు స్వీకరించారు. పంచాయతీ రాజ్ ఏఈగా ఎస్. చైతన్య బాబు, పాలనాధికారిగా జి. అన్నపూర్ణేశ్వరి, సీనియర్ అసిస్టెంట్‌గా పీవీఎస్ఎన్ మూర్తి, జూనియర్ సహాయకులుగా కుమారి జె. సాయి మాధురి బాధ్యతలు స్వీకరించారు.

భారీ అన్నసమారాధన

పెంటపాడు, అక్టోబరు 4 :వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పెంటపాడు వెలమ సంఘం మేడ వద్ద శుక్రవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, బండారు వెంకట్రావు, వెలమ యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

తపాలశాఖ వారోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

భీమవరంటౌన్, అక్టోబరు 4 : కేంద్ర ప్రభుత్వ శాఖల్లో తపాలా శాఖ చాలా కీలకమైనదని, పోస్టల్ శాఖలో ప్రజలకు సంక్షేమ పథకాలు అనేకం ఉన్నాయని భీమవర హెడ్ పోస్ట్ మాస్టర్ పోలమూరి రాజు అన్నారు. భీమవరం ప్రధాన తపాల కార్యాయలంలో శ్రీవిజ్ఞానవేదిక, తపాల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ తపాల శాఖ దినోత్సవ వేడుకల బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 9 నుంచి 16వ తేదీ వరకు వారోత్సవాలను నిర్వహిస్తామన్నారు. పీఆర్వో సత్యనారాయణ, సూపర్ వైజర్ లెలిన్ పోస్టల్ విధి విధానాలను వివరించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 38 ఏళ్లుగా తపాలా శాఖతో కలిసి వారోత్సవాలను నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు పోటీలు, స్టాంపులు, నాణేల ప్రదర్శన, 16న ఉత్తమ పోస్టల్ అధికారులకు సత్కారాలు చేస్తామని తెలిపారు. అరసవల్లి సుబ్రహ్మణ్య, భట్టిప్రోలు శ్రీనివాసరావు, ఎస్‌కే చాన్ బాషా, పెండ్యాల సరిత, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు

రంగసాయికి ఉత్తమసేవా అవార్డు అందజేత

భీమవరంటౌన్, అక్టోబరు 4 : ఇటీవల స్వచ్ఛతా హీ సేవ ప్రభుత్వ కార్యక్రమంలో గాంధీ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రభుత్వ ఉత్తమ సేవా అవార్డులను అందించారని సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి తెలిపారు. కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యేలు పులపర్తి రామాంజనేయులు, కనుమూరి రఘురామకృష్ణరాజు, పితాని సత్యనారాయణ, జేసీ టి.రాహుల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందించి సత్కరించారని తెలిపారు.